క్లుప్తంగా

వెంకటేష్‌ను కలిసిన మెప్మా సీఎంఎం



వెంకటేష్‌కు పుష్పగుచ్ఛం ఇస్తున్న సుబ్రహ్మణ్యం

చీరాల: చీరాల మున్సిపాలిటీలో మెప్మా సిటీ మిషన్ మేనేజర్‌గా నియమితులైన నర్రా సుబ్రహ్మణ్యం గురువారం చీరాలలో వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి కరణం వెంకటేష్‌ను మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు. ఆయన వెంట మెప్మా సీఓలు ఉన్నారు.

సివిల్స్ ర్యాంకర్‌కు అభినందనల వెల్లువ



లక్ష్మీసునీతను అభినందిస్తున్న ప్రముఖులు

మార్టూరు: సివిల్స్ ర్యాంకర్ లక్ష్మీ సునీతకు గురువారం స్థానిక ప్రముఖులు ఘనంగా సత్కరించి అభినందించారు. లక్ష్మీ సునీత నివాసంలో ఆమె తల్లిదండ్రులు శ్రీనివాసరావు, భవానీ దంపతుల సమక్షంలో మార్టూరు రోటరీ క్లబ్ ప్రతినిధులు గ్రానైట్ అసోసియేషన్ సభ్యులు, ఇన్నర్ వీల్ క్లబ్ ప్రతినిధులు ఆమెను ఘనంగా సన్మానించారు.

30న మున్సిపల్ కౌన్సిల్ సమావేశం

చీరాల అర్బన్: చీరాల మున్సిపల్ కౌన్సిల్ సమావేశం మంగళవారం ఉదయం 11 గంటలకు మున్సిపల్ కౌన్సిల్ హాలులో చైర్మన్ జంజనం శ్రీనివాసరావు అధ్యక్షతన నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ కె.రామచంద్రారెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. సమావేశానికి కౌన్సిల్ సభ్యులు, కో–ఆప్షన్ సభ్యులు, మున్సిపల్ అధికారులు తప్పక హాజరుకావాలని ఆయన కోరారు.

విద్యుదాఘాతంతో ఆవు మృతి



చనిపోయిన ఆవు

బల్లికురవ: ఈదురు గాలుల వర్షానికి పొలాల్లోని విద్యుత్ సరఫరా వైర్లు తెగికింద పడటంతో ఆవు విద్యుదాఘాతానికి గురై అక్కడికక్కడే చనిపోయింది. ఈఘటన గురువారం మండలంలోని వైదన గ్రామ సమీపంలోని పొలాల్లో వెలుగు చూసింది. బాధితరైతు బండారు శ్రీనివాసరావు వివరాల మేరకు.. పొలాల్లో, గ్రామంలోని విద్యుత్ సరఫరా వైర్లు తెగిపడినా అధికారులు పట్టించుకోవటం లేదని వాపోయారు. మూడు రోజులుగా గాలులు వర్షం ధాటికి పొలాల్లోని వైర్లు అనేక సార్లు తెగి కిందపడ్డాయని, ఆవు మేస్తుండగా చనిపోయిందన్నారు. ఆవు విలువ రూ. 90 వేలు పైచిలుకు ఉంటుందని, ప్రభుత్వ పరంగా ఆదుకోవాలని రైతు వేడుకున్నాడు.

లారీ, కారు ఢీ- ఇద్దరికి గాయాలు



ప్రమాదానికి గురైన కారు

మార్టూరు: జాతీయ రహదారిపై గురువారం ఉదయం 4 గంటల ప్రాంతంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇరువురు గాయపడ్డారు. బాధితుల సమాచారం మేరకు.. విజయవాడకు చెందిన శ్రీకాంత్, బాబి, గురునాథం ముగ్గురు దర్శిలో జరిగిన కొలుపులకు హాజరై బుధవారం రాత్రి తిరిగి విజయవాడకు కారులో బయలు దేరారు. స్థానిక దుర్గా మల్లేశ్వరస్వామి ఆలయ సమీపంలో వీరి ముందు వెళ్తున్న ఓ లారీని ఢీ కొట్టింది. ప్రమాద తీవ్రతకు బాబీ, శ్రీకాంత్ గాయపడగా గురునాథం పరారీ అయినట్లు స్నేహితులు తెలిపారు. లారీ ఆగకుండా వెళ్లిపోగా యద్దనపూడి 108 సిబ్బంది క్షతగాత్రులు ఇరువురిని గుంటూరు ప్రభుత్వాసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు.

ట్రాక్టర్‌ను ఢీకొట్టిన బైకు

బల్లికురవ: పనుల నిమిత్తం పక్క గ్రామానికి వెళ్లి తిరిగి వస్తుండగా ముందు వెళ్తున్న ట్రాక్టర్‌ను బైక్‌తో ఢీకొట్టటంతో ఇరువురు గాయాలపాలయ్యారు. ఈ ఘటన గురువారం సాయంత్రం నార్కెట్‌పల్లి–మేదరమెట్ల నామ్ రహదారిలోని మండలంలోని కొప్పరపాడు గ్రామంలో జరిగింది. అందిన సమాచారం ప్రకారం.. అద్దంకి మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన కొప్పరావూరి సుమంత్, కుందుర్తి శ్రీను వైదన నుంచి గ్రామానికి వెళ్తుండా ఈప్రమాదం సంభవించింది. సుమంత్‌కు తీవ్రగాయాలు కాగా, శ్రీనుకు స్వల్ప గాయాలయ్యాయి. హైవే అంబులెన్స్ ప్రాథమిక చికిత్స తర్వాత మెరుగైన చికిత్స కోసం అద్దంకి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

వలంటీర్లే సంక్షేమ సారథులు



అద్దంకిలో వలంటీర్లకు ధ్రువపత్రాన్ని అందజేస్తున్న శాప్‌నెట్ చైర్మన్ కృష్ణచైతన్య



మార్టూరు: పురస్కార గ్రహీతలతో జెడ్పీ వైస్‌చైర్మన్, ఎంపీపీ

- వలంటీర్లకు పురస్కారాలు ప్రదానం
- పాల్గొన్న శాప్‌నెట్ చైర్మన్ కృష్ణచైతన్య

అద్దంకి రూరల్: సీఎం జగన్ మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న ప్రతి సంక్షేమ పథకాన్ని లబ్ధిదారులకు అందజేస్తున్న సంక్షేమ సారథులు వలంటీర్లని రాష్ట్ర శాప్‌నెట్ చైర్మన్, అద్దంకి నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జి బాచిన కృష్ణచైతన్య పేర్కొన్నారు. గురువారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ టీ రవికుమార్ అధ్యక్షతన వలంటీర్లకు వందనం కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న కృష్ణచైతన్య మాట్లాడుతూ సీఎం జగనన్న ప్రవేశపెట్టిన వలంటీర్ల వ్యవస్థతో ప్రజలకు సంక్షేమ పథకాలు పారదర్శకంగా అందుతున్నాయన్నారు. అనంతరం వలంటీర్లకు సేవారత్న, సేవా మిత్ర పురస్కారాల ప్రదానం చేసి శాలువ కప్పి ధ్రువపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఎల్ ఎస్తేరమ్మ, వైస్ చైర్మన్‌లు దేసు పద్మేష్, అనంతలక్ష్మీ, ఎస్ కొండలు, పూనూరి నరేంద్ర, గూడా శ్రీనివాసరెడ్డి, సోని, కాకాని రాధకృష్ణమూర్తి, కౌన్సిలర్లు, స్థానిక నాయకులు సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

వలంటీర్ల సేవలు మరువలేనివి..

మార్టూరు: ప్రభుత్వ పథకాలను అవినీతి రహితంగా, పారదర్శకంగా ప్రజలకు అందించటంలో వలంటీర్ల పాత్ర మరువలేనిదని జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ చుండి సుజ్ఞానమ్మ అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో గురువారం నిర్వహించారు. గ్రామ వలంటీర్‌ల సేవా పురస్కారాలు కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా మార్టూరులోని సచివాలయ–4 పరిధిలోని గ్రామ వలంటీర్ అట్లూరి సుకన్యకు సేవా వజ్ర, సచివాలయం–3కు చెందిన మండెపూడి ప్రవీణ్‌కుమార్, సచివాలయం–2కు చెందిన ప్రగడ దుర్గా భవాని, బొబ్బేపల్లి, జొన్నతాళి, ద్రోణాదుల గ్రామాలకు చెందిన వలంటీర్లు మేకా సుమన్ బాబు, ఆవుల అపర్ణ, పల్లెపోగు సుకన్యలకు సేవా రత్న పురస్కారాలతో పాటు మరో 335 మందికి అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ భూక్యా శాంతిబాయి, ఎంపీడీవో కృష్ణకుమారి, వలంటీర్‌లు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.



కారంచేడులో వలంటీర్‌ను సత్కరిస్తున్న జెడ్పీటీసీ, ఎంపీడీఓ, సర్పంచ్

కారంచేడులో..

కారంచేడు: గ్రామాల్లో విధులు నిర్వహించే వలంటీర్లు ప్రభుత్వ సంక్షేమ సారథులుగా ఉన్నారని వైస్ ఎంపీపీ యార్లగడ్డ సుబ్బారావు అన్నారు. గురువారం ఆయన కారంచేడు మండల పరిషత్ సమావేశ హాలులో నిర్వహించిన 'వలంటీర్లకు వందనం' కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ ప్రభుత్వ పాలనలో గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థ దేశ చరిత్రలో ఒక విప్లవమన్నారు. జెడ్పీటీసీ సభ్యురాలు యార్లగడ్డ రజనీశ్రీనివాసరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వరుసగా ఉత్తమ సేవలందించిన వలంటీర్లను ఘనంగా సత్కరించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో మండలంలోని దగ్గుబాడు గ్రామానికి చెందిన దండమూడి బాబూరావుకు సేవావజ్ర అవార్డుతో సత్కరించారు. సేవారత్న అవార్డుకు మండలంలోకి ఆదిపూడి, దగ్గుబాడు, కారంచేడు, కుంకలమర్రు ఐదుగురికి అవార్డులు అందించారు. అన్ని గ్రామాల పరిధిలో 176 మంది వలంటీర్లకు సేవామిత్రల అవార్డులతో సత్కరించారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి కేవీ రామారావు, ఎంపీడీఓ డీ విజయలక్ష్మి, ఈఓపీఆర్డీ రమేష్‌బాబు, కార్యాలయ సూపరిండెంట్ లక్ష్మీనారాయణ, మోటాని మధుసూధనరావు, అన్ని గ్రామాలకు చెందిన సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, మండల, గ్రామ స్థాయి అధికారులు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.



టీటీడీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డితో బత్తుల, రావి

కల్యాణ మండప నిర్మాణానికి సహకారం

కారంచేడు: కల్యాణ మండపం నిర్మాణానికి పూర్తి సహకారం అందిస్తామని టీటీడీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి హామీ ఇచ్చారు. తిరుమల తిరుపతి దేవస్థాన ఆధ్వర్యంలో పర్చూరు మండలం నూతలపాడులో నిర్మాణం చేయనున్న మండపం ప్లాన్‌లో కొన్ని మార్పులు, చేర్పుల విషయమై రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్, సహకార రంగ ప్రభుత్వ సలహాదారు బత్తుల బ్రహ్మానందరెడ్డి, ఉమ్మడి ప్రకాశం డీసీఎంఎస్ మాజీ చైర్మన్ రావి రామనాథంబాబుల ఆధ్వర్యంలో గురువారం తాడేపల్లిలోని వైవీ సుబ్బారెడ్డి స్వగృహంలో కమిటీ సభ్యులు కలసి విన్నవించారు. గతంలో ఉన్న మండపం కొలతల్లో కొన్ని మార్పులు చేసి 180 అడుగుల పొడవు, 60 అడుగుల వెడల్పుతో నిర్మాణం చేపట్టడానికి సుబ్బారెడ్డి సుముఖత వ్యక్తం చేసినట్లు వారు తెలిపారు.

కార్యక్రమంలో పర్చూరు ఏఎంసీ మాజీ చైర్మన్ పోలూరి శివారెడ్డి, కుర్రి బాపిరెడ్డి, భవనం రాజగోపాల్‌రెడ్డి, కంభంపాటి నరశింహారావు, ఆదిపూడి సొసైటీ అధ్యక్షుడు యర్రం లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నూతన కాలనీలో మౌలిక వసతుల కల్పన

- కరణం బలరామకృష్ణమూర్తి

వేటపాలెం: నూతన కాలనీల్లో మౌలిక వసతుల కల్పనలు వేగవంతం చేయాలని ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి అధికారులకు సూచించారు. మండలం పరిధిలోని దేశాయిపేట పంచాయతీ పరిధిలోని వివేకానంద కాలనీలో నిర్మాణంలో ఉన్న సిమెంట్ రోడ్లు, వాటర్ పైప్ లైన్స్, ఎలక్ట్రికల్, పైప్‌లైన్లను ఎమ్మెల్యే గురువారం పరిశీలించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ కాలనీల్లో అంతర్గత విద్యుత్ లైన్ల ఏర్పాటు వేగంగా పూర్తి చేయాలని తెలిపారు. కార్యక్రమంలో చీరాల ఎంపీడీఓ నేతాజీ, మాజీ సర్పంచ్ శ్రీధర్, దివి జయరావు, కత్తుల దుర్గరావు పాల్గొన్నారు.



వాటర్ పైప్‌లైన్‌ను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కరణం

కులమతాలకు అతీతంగా సంక్షేమ పథకాలు



పార్టీ కండువా కప్పి ఆహ్వానిస్తున్న కృష్ణచైతన్య

- శాప్ నెట్ చైర్మన్, నియోజకవర్గ ఇన్‌చార్జి కృష్ణచైతన్య

సంతమాగులూరు (అద్దంకి): జగనన్న పాలనలో కులమతాలకు అతీతంగా అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయని రాష్ట్ర శాప్ నెట్ చైర్మన్, నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జి బాచిన కృష్ణచైతన్య పేర్కొన్నారు. గురువారం సంతమాగులూరు మండలంలోని కొమ్మాలపాడు సచివాలయం పరిధిలోని కొమ్మాలపాడు గ్రామంలో మొదటిరోజు గడప గడపకుమన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణచైతన్య గ్రామంలోని ఇంటింటికి తిరుగుతూ సంక్షేమ పథకాల అమలు తీరును ప్రతి ఒక్కరిని అడిగి తెలుసుకున్నారు. గత ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు పొందాలంటే జన్మభూమి కమిటీల అనుమతి పొందాలని, నేడు ఆ పరిస్థితి లేకుండా వలంటీర్లే ప్రతి నెల ఒకటో తేదీ ఉదయం 5 గంటలకే ఇంటికి తెచ్చి ఇస్తున్నారన్నారు. రాబోయే ఎన్నికల్లో సీఎం జగన్‌ను ఆదరించాలని కోరారు. కార్యక్రమంలో మండల కన్వీనర్, జెడ్పీటీసీ సభ్యులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

20 కుటుంబాలు వైఎస్సార్ సీపీలో చేరిక..

సీఎం జగన్ మోహన్‌రెడ్డి అందిస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులైన సంతమాగులూరు మండలంలోని బండివారిపాలెం గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు 20 కుటుంబాలు గురువారం రాత్రి రాష్ట్ర శాప్‌నెట్ చైర్మన్, అద్దంకి నియోజకవర్గ ఇన్‌చార్జి బాచిన కృష్ణచైతన్య సమక్షంలో వైఎస్సార్ సీపీలోకి చేరారు. గ్రామ నాయకుడు మరియదాసు ఆధ్వర్యంలో చుండి యోబు, చుండి బుచ్చిబాబు, చుండి పెద్ద వెంకటస్వామి, చుండి నాని, మరియదాసు, ప్రేమ్‌కుమార్, మారసాని వెంకటస్వామి, నలగుడి నాగరాజు, చుండి పేరయ్య, చుండి వజ్రయ్య, నల్లగుడ ప్రభాకర్, చుండి పెద్ద ముత్తయ్య, చుండి పేరయ్య 20 కుటుంబాల వారికి కృష్ణచైతన్య పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు.



ప్రజలతో మాట్లాడుతున్న కృష్ణచైతన్య

శిక్షణ శిబిరాలతో చిన్నారుల్లో సృజనాత్మకత



చినగంజాంలో విద్యార్థులకు మెటీరియల్ అందిస్తున్న దాతలు



అద్దంకిలో శిబిరానికి హాజరైన విద్యార్థులు



సంతమాగులూరు: ఆటలాడుతున్న విద్యార్థులు

చినగంజాం: వేసవిలో శిక్షణ శిబిరాలతో చిన్నారుల్లో సృజనాత్మకత పెంపొందివచ్చని పలువురు వక్తలు పేర్కొన్నారు. మండల కేంద్రం చినగంజాం శాఖ గ్రంథాలయంలో అందిస్తున్న వేసవి శిక్షణ కార్యక్రమం అభినందనీయం కడవకుదురు ఎంపీటీసీ ఆమంచి వెంకట సుబ్బారావు అన్నారు. గురువారం దాత నరహరి శ్రీహరిరావు విద్యార్థులకు ఉచితంగా రాత పుస్తకాలు అందజేశారు. విద్యార్థులకు విద్యుత్ అంతరాయ సమయంలో శిక్షణ ఆటంకం కలగడాన్ని దృష్టిలో ఉంచుకొని ఇన్వర్టర్‌ను బహూకరించనున్నట్లు ఆయన హామీ ఇచ్చారు. దాత శ్రీహరిరావు వేసవి శిబిరంలో విద్యార్థులు అందరికీ రాత పుస్తకాలు, వీటితో పాటు గ్రూపు 1, 2, డీఎస్సీ, రైల్వే, ఎస్‌ఐ పోటీ పరీక్షలకు మెటీరియల్ ఆయన గ్రంథాలయానికి అందజేశారు. కార్యక్రమంలో లైబ్రేరియన్ ఏఎం లక్ష్మీ నరసింహాచార్యులు, పల్లపోలు లక్ష్మీనారాయణ, రిసోర్స్ పర్సన్ వై రామాంజనేయులు, పల్లపోలు శ్రీబాబు, రామాంజనేయ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వేసవి శిక్షణ శిబిరంలో స్పోకెన్ ఇంగ్లిష్..

అద్దంకి/అద్దంకి రూరల్: అద్దంకి శాఖాగ్రంథాలయంలో నిర్వహిస్తున్న వేసవి విజ్ఞాన శిబిరంలో లైబ్రేరియన్ చుండూరు సుగుణరావు ఆధ్వర్యంలో గురువారం విద్యార్థులకు స్పోకెన్ ఇంగ్లిషు తరగతులు నిర్వహించారు. అనంతరం క్విజ్ పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు.

సంతమాగులూరు శాఖా గ్రంథాలయంలో నిర్వహిస్తున్న వేసవి విజ్ఞాన శిబిరాలకు విశేష స్పందన లభిస్తోంది. గురువారం శిబిరానికి 33 మంది విద్యార్థులు హాజరైనట్లు లైబ్రేరియన్ బీ భాస్కరరెడ్డి తెలిపారు.

చీరాల అర్బన్: గ్రంథాలయంలో నిర్వహిస్తున్న వేసవి విజ్ఞాన శిబిరం జూన్ 11వ తేదీ వరకు నిర్విరామంగా నిర్వహిస్తున్నట్లు లైబ్రేరియన్ డీ ధనమ్మ తెలిపారు. గ్రంథాలయంలో ఉపాధ్యాయుడు హేమంత్ విద్యార్థులకు దేశభక్తి గీతాలు, నీతి పద్యాలు వాటిలో పోటీలు నిర్వహించారు.

ఈదురు గాలులతో కూడిన వర్షం



నేలకొరిగిన విద్యుత్ స్తంభాలు

- పలుచోట్ల నేలకొరిగిన విద్యుత్ స్తంభాలు
- కుక్కలవారిపాలెంలో ఆలయంపై పిడుగుపాటు



కుక్కలవారిపాలెంలో పిడుగుపాటుకు గురైన రామాలయం

చినగంజాం: అకస్మాత్తుగా కురిసిన వర్షాలతో జనం ఇబ్బందులు పడ్డారు. మండలంలో గురువారం ఉరుములు, మెరుపులు, ఈదురు గాలులతో కూడిన భారీ వర్షం కురిసింది. పలు గ్రామాల్లో చిన్నపాటి పూరి గుడిసెలు, గృహాలు సైతం ఇంటి కప్పులు గాలులకు దెబ్బతిన్నాయి. పలు ప్రాంతాల్లో విద్యుత్ స్తంభాలు సైతం నేలకొరిగాయి. ఉప్పు కొఠారుల్లో విద్యుత్ స్తంభాలు నేలకొరగడంతో పాటు తీగలు తెగి పడ్డాయి. విద్యుత్ తీగలు తెగి పడటంతో విద్యుత్ శాఖకు నష్టం వాటిల్లినట్లు విద్యుత్ శాఖ ఏఈ ఘననారాయణ తెలిపారు. పలు ప్రాంతాలలో పిడుగులు సైతం పడి ప్రజలు భయాందోళనకు గురయ్యారు. రాజుబంగారుపాలెం పంచాయతీ కుక్కల వారిపాలెం గ్రామంలోని సీతారామాలయంలో ఆలయ గోపురంపై పిడుగు పడటంతో పాక్షికంగా దెబ్బతింది. పిడుగు పడే సమయంలో ఆలయ ప్రాంగణంలో ఆడుకుంటున్న పిల్లలు భయాందోళనతో పరుగులెత్తారు. ఉప్పు కొఠారుల్లో వర్షపు నీరు నిలిచిపోయింది.

పర్చూరు(చినగంజాం): మండలంలో అకస్మాత్తుగా వచ్చిన గాలివానకు పలు విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి. పర్చూరు నుంచి అడుసుమల్లి వెళ్లే పాత మద్రాస్ రోడ్డు పక్కన 11 స్తంభాలు పడిపోయినట్లు విద్యుత్ శాఖ ఏడీఈ రమేష్ బాబు తెలిపారు. పలుచోట్ల చెట్టు విరిగి తీగలపై పడటంతో పలు గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. డివిజన్ పరిధిలోని సుమారు 30 వరకు స్తంభాలు పడిపోయినట్లు ఆయన తెలిపారు.

రైళ్లపై రాళ్లు వేయడం నేరం



అవగాహన కల్పిస్తున్న రైల్వే పోలీసులు


చీరాల రూరల్: ప్రయాణించే రైళ్లపై రాళ్లు వేయడం నేరమని ఆర్‌పీఎఫ్ సీఐ శ్రీనివాసరావు, చీరాల రైల్వే ఎస్‌ఐ సీహెచ్ కొండయ్యలు అన్నారు. గురువారం స్థానిక రైల్వే స్టేషన్ సమీపంలో ప్రజలకు రైల్వే ఆస్తులపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆకతాయిలు ఎవరైనా రైళ్లపై రాళ్లు విసరడం వలన ప్రయాణికులు గాయపడే అవకాశాలున్నాయన్నారు. అలాగే రైల్వే ఆస్తులు ధ్వంసం అయ్యే అవకాశం కూడా ఉందన్నారు. ఈ రెండు కారణాలు మంచిది కాదన్నారు. ఇలాంటి చర్యలకు బాధ్యత వహించి, వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఆర్‌పీఎఫ్, రైల్వే పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

నేడు వలంటీర్లకు వందనం

చీరాల అర్బన్: మున్సిపాలిటీలో పనిచేస్తున్న వార్డు వలంటీర్లకు 'వలంటీర్లకు వందనం–2023' కార్యక్రమాన్ని శుక్రవారం సాయంత్రం 4 గంటలకు ఓపెన్ ఎయిర్ థియేటర్‌లో మున్సిపల్ చైర్‌పర్సన్ అధ్యక్షతన నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ కే రామచంద్రారెడ్డి గురవారం ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి, వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి కరణం వెంకటేష్, ఆర్డీవో పి.సరోజిని ముఖ్య అతిథులుగా పాల్గొంటారన్నారు.

బల్లికురవ: సచివాలయాల్లో పనిచేస్తున్న వలంటీర్లకు శుక్రవారం బల్లికురవ, కొప్పరపాడుల్లో సత్కారాలు చేపట్టనున్నట్లు ఎంపీడీవో సీహెచ్‌కృష్ణ గురువారం తెలిపారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర శాప్‌నెట్ చైర్మన్, నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జి బాచిన కృష్ణచైతన్య పాల్గొన్నాంటారని తెలిపారు. మండలస్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నాలని ఎంపీడీవో కోరారు.

షార్ట్ సర్క్యూట్‌తో గడ్డివామి దగ్ధం



మంటలార్పుతున్న ఫైర్ సిబ్బంది

పర్చూరు (చినగంజాం): ఈదురు గాలుల సమయంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కావడంతో గడ్డివామి దగ్ధం అయింది. గురువారం మధ్యాహ్నం పోతుకట్ల గ్రామంలో మోదుకూరి మురళీకృష్ణకు చెందిన గడ్డివామి దగ్ధం అయింది. ప్రమాద సమాచారాన్ని అగ్నిమాపక సిబ్బందికి స్థానికులు సమాచారం ఇవ్వడంతో సిబ్బంది ఘటనా స్థలానికి వచ్చి మంటలను అదుపు చేశారు. ప్రమాదంలో తగులబడిన గడ్డివామి విలువ సుమారు రూ.1.5 లక్షలు ఉంటుందని బాధితుడు తెలిపారు.

విద్యార్థులకు అభినందనలు



విద్యార్థులను సన్మానిస్తున్న ఎంఈవో సత్యనారాయణ

ఇంకొల్లు (చినగంజాం): పదో తరగతి ఫలితాల్లో అత్యున్నత మార్కులు సాధించిన విద్యార్థులకు గురువారం అభినందన సభ నిర్వహించారు. ఏపీ యూటీఎఫ్ మండల శాఖ ఆధ్వర్యంలో 2022–23 మండల స్థాయిలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించి వారిని సన్మానం చేశారు. ఈ సభకు మండల శాఖ అధ్యక్షులు షేక్ మస్తాన్‌వలి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లిషు, తెలుగు మీడియంలో ప్రథమం సాధించిన వారిని సన్మానిస్తున్నట్లు ఆయన వివరించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంఈవో సత్యనారాయణ మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను వినియోగించుకొని విద్యార్థులు బాగా చదివి ఉన్నత స్థానాలను సాధించాలని ఆకాంక్షించారు. మొత్తం 10 మంది విద్యార్థులను సత్కరించారు. కార్యక్రమంలో జిల్లా యూటీఎఫ్ ప్రధాన కార్యదర్శి అడుగుల శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి ఇమ్మానియేలు, కార్యదర్శి విజయలక్ష్మి, గౌరవాధ్యక్షుడు పి సత్యనారాయణ, ట్రెజరర్ ఎం మాధవి, పాఠశాలల హెచ్‌ఎంలు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

కొప్పరపాలెంలో ముగిసిన కొలుపులు



దేవాలయం వద్ద పాపావేశం

బల్లికురవ: మండలంలోని కొప్పరపాలెం గ్రామంలో ఒట్టిగొర్లవారి అంకమ్మతల్లి కొలుపులు గురువారం రాత్రితో ముగిశాయి. ఆదివారం అమరావతి సముద్ర స్నానానికి అంకమ్మతల్లి ఉత్సవ విగ్రహాన్ని బొల్లావులను తీసుకెళ్లారు. సోమ, మంగళ, బుధవారాల్లో బొల్లావులు, అమ్మవారి ఉత్సవ విగ్రహం వీరతాళ్లతో గ్రామోత్సవం చేపట్టారు. గురువారం పాపావేశం, కోట గొర్రె గుడారసేవతో కొలుపులు ముగించారు. కొలుపుల్లో భాగంగా రాత్రికి అన్నదానం చేపట్టారు.